# COVID-19 Survey Conducted in Dravidian University - Adopted Villages Day-2

# ద్రావిడ విశ్వవిద్యాలయ దత్తత గ్రామాల్లో కోవిడ్–19పై రెండవ రోజు కొనసాగిన అవగాహన సర్వేలు

తేది: 15.07.2020

యుజిసి, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయం దత్తత గ్రామాల్లో కోవిడ్–19పై అవగాహన సర్వేలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ సర్వే బృందం రెండవ రోజు బుధవారం పొగురుపల్లె గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామస్థుల నుండి కోవిడ్–19పై వారికి గల అవగాహన స్థాయిలను పరిశీలించడమే కాక, ఉద్యోగ, ఆహార భద్రత, కుటుంబ భద్రత, విద్య, భౌతిక మరియు మానసిక ఆరోగ్యాలు మొదలైన అంశాలలో గ్రామస్థులు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటున్నారు, వాటిని అధిగమించడానికి ఏ విధమైన వ్యూహాలు / మార్గాలను అనుసరిస్తున్నారనే సమాచారాన్ని సేకరించారు. సమాచారం అందించిన వారికి మాస్క్‌లను పంచిపెట్టి, వాటి ప్రాధాన్యతను కూడా తెలియజేశారు. ఈ సర్వే ద్వారా కరోనా వైరస్‌కు సంబంధించిన ఎన్నో తెలియని విషయాలు ముఖాముఖి మాట్లాడటం ద్వారా తెలుసుకున్నామని, అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నామని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా బృందం సభ్యులు డా.మారియప్పన్, డా.కిషోర్, డా.శైలమ్మ మరియు యు.బి.ఎ కోఆర్డినేటర్ డా.యశోద, పంచాయితీ కార్యదర్శి, సంక్షేమ అధికారి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.




DRAVIDIAN UNIVERSITY
UNNAT BHARAT ABHIYAN
DRAVIDIAN UNIVERSITY
AWARENESS SURVEY ON
COVID -19
IN THE ADOPTED VILLAGES


POCO
SHOT ON POCO X2